తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

సోమవారం 01 సెప్టెంబర్ 2025 | పేజీలు : 8




# గోదావరి.. వరద ఉధృతి

**48 అడుగులకు చేరిన గోదావరి..**

**11లక్షల 44వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల..**

**భద్రాచలం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి- రెండో ప్రమాద హెచ్చరిక జారీ..**

భద్రాచలం ఆగష్టు 31 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు పుణ్యక్షేత్రం భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతూ శనివారం ఉదయం 48 అడుగులకు చేరడంతో, అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. దీంతో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

**వివరాలు ఎలా ఉన్నాయి...**

గత కొద్ది రోజులుగా మహారాష్ట్ర, తెలంగాణలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా గోదావరికి వరద ప్రవాహం పోటెత్తింది. భద్రాచలం వద్ద నీటిమట్టం శుక్రవారం రాత్రి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి అయిన 43 అడుగులను దాటింది. వరద ఉధృతి గంటగంటకు పెరుగుతుండటంతో, ఆదివారం ఉదయానికి నీటిమట్టం 48 అడుగుల మార్కును తాకింది. దీంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమై రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేసి, నదీ తీర ప్రాంతాలను హెచ్చరించింది.

**జలదిగ్బంధంలో లోతతట్టు ప్రాంతాలు.**

గోదావరి ఉధృతి కారణంగా భద్రాచలంలోని స్నాన ఘట్టాలు, కల్యాణ కట్ట ప్రాంతం పూర్తిగా నీట మునిగాయి. పట్టణంలోకి వరద నీరు చేరకుండా అధికారులు కరకట్టపై ఉన్న స్లూయిజ్ గేట్లను మూసివేశారు. వరద ప్రభావంతో చర్ల, దుమ్ముగూడెం, మండలాల్లోని పలు గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. అనేక లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు నీట మునిగాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**అధికార యంత్రాంగం అప్రమత్తం.**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేశారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) బృందాలు కూడా క్షేత్రస్థాయిలో సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయి. ప్రజలు ఎవరూ నదిలోకి వెళ్లవద్దని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. గోదావరికి వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని కేంద్ర జలసంఘం హెచ్చరించిన నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.



**వికృత శబ్దాలను విడుదల చేస్తున్న**

# డీజేలు

వార్తా లోపలి పేజీలో

## గుండె ఆగిపోతోంది.. జాగ్రత్త

- ఇటీవల కాలంలో అధికమవుతున్న గుండెపోటు మరణాలు
- శారీరక శ్రమ వ్యాయామం తప్పనిసరి అంటున్న వైద్యులు
- అధిక స్టెరాయిడ్స్ వాడకంతో గడ్డ కడుతున్న రక్తం
- ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ భరత్ సింగ్



వార్తా లోపలి పేజీలో

## గణనాథుని ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

**భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ**



3లో

# రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు తక్షణమే పెంచాలి

**లేనిపక్షంలో హైదరాబాదులో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తాం**

**వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగుల నియోజకవర్గ సన్నాహక సమావేశం**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**



**కోదాడ, ఆగస్టు 31( జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవృద్ధులు, వితంతువులు ఒంటరి మహిళలకు 4000 రూ, వికలాంగులకు 6000 రూ, పెన్షన్లు ఇస్తానని ఇవ్వకుండా మోసం చేస్తున్నాడని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు.కోదాడ పట్టణంలో వికలాంగులు చేయుత పెన్షన్ దారుల నియోజకవర్గ సన్నాహక సమావేశం ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్ లో కోదాడ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేసి మాట్లాడాడు చేయూత పెన్షన్దారులందరకు పెన్షన్లను ఇవ్వలేని రేవంత్ రెడ్డి తను గద్దె దిగిపోవాలని హెచ్చరిస్తూ పెన్షన్లను పెంచాలని అన్నారు. లేనిపక్షంలో హైదరాబాద్ లో సెప్టెంబర్ నెలలో లక్షలాది మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలతో మహా గర్జన సభను ఏర్పాటు చేసి చేయూత పెన్షన్ దారుల శక్తిని చూపెడతామని అన్నారు. పక్క రాష్ట్రంలో 4000 రూ, 6000 రూ, పెన్షన్లను ఇస్తున్నారని గుర్తు చేస్తూ అదేవిధంగా ఈ రాష్ట్రంలో

మిగతా 7లో

# జీవన తాత్త్వికత తెలిసిన కవి మునాసు వెంకట్

## ఎమ్మెల్సీ గోరటి వెంకన్న



**నల్గొండ బ్యూరో (జనంసాక్షి)**

ప్రకృతితో మమేకమై జీవన తాత్వికతను తన కవిత్వంలో నేర్పుగా ఆవిష్కరించగల కవి మునాసు వెంకట్ అని ప్రజా కవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. సృజన సాహితీ ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నల్గొండకు చెందిన ప్రముఖ కవి మునాసు వెంకట్ రచించిన " దాపు " కవితా సంపుటి పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా గోరటి వెంకన్న మాట్లాడుతూ అస్తిత్వ ఉద్యమాలలో దళిత బహుజన కవిత్వాన్ని సుసంపన్నం చేసిన కవుల్లో మునాసు వెంకట్ ముందు వరుసలో ఉంటారని అభిప్రాయపడ్డారు. కాగా " దాపు " కవితా పుస్తకాన్ని విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఆవిష్కరించారు. డాక్టర్ బెల్లి యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ విమర్శకులు అంబటి సురేంద్ర రాజు మాట్లాడుతూ అట్టడుగు వర్గ జీవితాలతో అంతర్జాతీయ స్థాయి కవిత్వం రాసిన కవి మునాసు వెంకట్ అని కొనియాడారు. మరొక విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ నవ్యమైన అభివ్యక్తితో తనదైన శైలిలో కవిత్వం రాసిన మునాసు వెంకట్ కవిత్వం తెలుగు సాహిత్యం ఉన్నంతకాలం అజరామరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, కవి గాయక సిద్ధార్థ, బైరెడ్డి కృష్ణారెడ్డి, డాక్టర్ తందు కృష్ణ కౌండిన్య, భానుశ్రీ కొత్వాల్, పెరుమాళ్ళ ఆనంద్, అంబటి వెంకన్న, తుల శ్రీనివాస్, మేరెడ్డి యాదగిరి రెడ్డి, శీలం భద్రయ్య, బోధనం నర్సిరెడ్డి, పగడాల నాగేందర్, భూతం ముత్యాలు, సాగర్ల సత్తయ్య, బ, కస్తూరి ప్రభాకర్,మాదగాని శంకరయ్య, బండారు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి

## కనీస వేతనం, ఉద్యోగ భద్రత కోసం పోరాడుదాం

## సీఐటీయు మండల నూతన కమిటీ ఎన్ని






**కారేపల్లి, అగష్టు31 (జనంసాక్షి) :** పల్లెలో పారిశుధ్యం పనులతో ప్రజలను రోగాల బారి నుండి కాపాడుతున్న పంచాయతీ కార్మికులతో ప్రభుత్వాలు వెట్టిచారికి చేయించుకుంటున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. ఆదివారం కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్‌లో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) కారేపల్లి మండల మహాసభ జరిగింది. ఈసభలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకవచ్చి మల్టీపర్పస్ విధానం కార్మికులను కాలరాసేదిగా ఉందన్నారు. నెలవారి వేతనాలు లేక కార్మికుల కుటుంబాలు అవస్థల పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు నిధులు లేక పారిశుధ్య పనులు, మరమ్మత్తులు చేయలేక పంచాయతీ ప్రజల ఈసడింపులకు గురవుతున్నారన్నారు. పోరాటాలతోనే కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత సాధ్యమన్నారు. నూతన కమిటీ ఎన్నిక గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షకార్యదర్శులు ఎస్‌కె.హుస్సేన్, శాతురాజుపల్లి నాగేశ్వరరావు తో పాటు మరో 19 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఘనంగా ఏఎస్ఐ జాఫర్ పదవి విరమణ వీడ్కోలు సన్మానం

## జాఫర్ సేవలు అభినందనీయం : మిర్యాలగూడ డిఎస్ పి రాజశేఖర్ రాజు



**మాడ్గులపల్లి ఆగస్టు 31 (జనంసాక్షి):** మాడ్గులపల్లి పోలీస్ స్టేషన్ లో ఎఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎండి జాఫర్ పదవి విరమణ పొందడం జరిగింది. ఆదివారం ఎస్ఐ కృష్ణయ్య అధ్యక్షతన పోలీస్ స్టేషన్ లో ఆత్మీయ పదవి విరమణ వీడుకోలు సమావేశాన్ని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1989వ సంవత్సరంలో పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా జీవితాన్ని ప్రారంభించిన మహమ్మద్ జాఫర్ 37 సంవత్సరాలలో వివిధ ర్యాంకులలో ఉన్నతమైన సేవలను అందించి వృత్తిని దైవంగా భావించి క్రమశిక్షణ పట్టుదలతో పనిచేశారన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ పొందడం సహజమైనప్పటికీ వృత్తి పట్ల గౌరవం కలిగిన జాఫర్ లాంటి ఉద్యోగులు పదవి విరమణ పొందడం పోలీస్ శాఖ నిబద్ధత కలిగి నమ్మకంతో పనిచేసే వ్యక్తిని కోల్పోతుందన్నారు. ప్రతి పోలీస్ జాఫర్ గుణగణాలను అలవర్చుకొని మంచి పేరు తెచ్చుకోవాలని డి.ఎస్.పి రాజశేఖర్ రాజు కోరారు .మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎండి ప్రసాద్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో 37 ఏళ్లుగా నీతి నిజాయితీలతో పని చేసిన జాఫర్ తన ఇద్దరు కుమారులను పోలీస్ శాఖలోనే ఉద్యోగులుగా చూడడం అభినందనీయం అన్నారు. ఎస్ఐ కృష్ణయ్య మాట్లాడుతూ ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే మనస్తత్వం కలిగిన ఎ ఎస్ఐ జాఫర్ ఇలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని విధుల పట్ల అంకితభావంతో పనిచేసే వ్యక్తిని పోలీసు శాఖ కోల్పోతుందన్నారు, అనంతరం ఎఎస్ఐ జాఫర్ దంపతులను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అదేవిధంగా పదవి విరమణ పొందిన యేసయ్య ను ఎస్ఐ కృష్ణయ్య సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది.

# రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు తక్షణమే పెంచాలి

ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వీహెచ్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందె రాంబాబు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్ర సురేష్ మాదిగ, విహెచ్పిఎస్ జాతీయ నాయకులు కర్ల విజయరావు, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు పులి నాగేశ్వరరావు, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము, ఎంఎస్పిరాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, ఎంఎస్పి జిల్లా నాయకులు బచ్చలకూరి వెంకన్న, ఎంఎస్పి జిల్లా కార్యదర్శి బొడ్డు కుటుంబరావు, ఎంఎస్పి జిల్లా నాయకులు మారపంగు రామంజి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు మరియు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పీడితుల పక్షాన నిలబడేది కమ్యూనిస్టులే

## సీపీఐ బలోపేతానికి పరితపించిన నేత మంగు



కారేపల్లి, అగష్టు31(జనంసాక్షి) :

ప్రపంచ వ్యాప్తంగా పీడితుల పక్షం వహిస్తూ వారి పక్షాన నిఖార్సుగా నిలబడేది కమ్యూనిస్టులే అని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాలో ఇటివల మృతి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు గుగులోత్ మంగు సంస్మరణ సభ సీపీఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో దండి రమేష్ మాట్లాడుతూ ప్రజాసమస్యలే ఏజెండాగా కమ్యూనిస్టులు నిరంతరం పోరాటాలు చేసిన ఫలితంగానే పాలకులు పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పాలకులు ఇచ్చిన హామీలు అమలయ్యేంతవరకు ప్రభుత్వాలపై పోరాటాలతో ఒత్తిడి తెస్తామన్నారు. గుగులోత్ మంగు నిబద్దత గల కార్యకర్త అని కొనియాడారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ లో కీలక భూమిక పోషించారన్నారు. మంగు లేని లోటు కుటుంబానికే కాక ఈప్రాంత పార్టీకి తీరని లోటన్నారు. ఈ సంస్కరణ సభలో సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతాదేవి, రావి శివరామకఅష్ణ, శంకర్, బంధం నాగయ్య, ఉంగరాల సుధాకర్, గుగులోతు రామ్ చందర్, బస శ్రీనివాసరావు, నాయకులు పాటి అనంతరాములు, రాయల రామారావు, పోతనబోయిన రవి, సహదేవ్, అమఅ, బావుసింగ్, కౌలియా, హరి సింగ్, రవి, మంగు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కోలాటాలతో, పాటలతో ఘనంగా వినాయక చవితి వేడుకలు

## ప్రతి గ్రామంలో పండగ వేడుకలు,పోటాపోటీగా నృత్యాలు



**కోదాడ, ఆగస్టు 31 (జనంసాక్షి)** కోదాడ నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి గ్రామములో పూజా కార్యక్రమం ముగిసిన తర్వాత మహిళలు, చిన్నారులు కోలాటాలతో సందడి చేస్తున్నారు.సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసే తెలంగాణ మహిళలు కోలాటాలతో సందడి చేస్తున్నారు.



## రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు
# వెనక్కి తీసుకోవాలి

**చౌటుప్పల్, ఆగస్టు 31 (జనంసాక్షి):**
బీహార్ ఎన్నికల ప్రచారంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో ఆదివారం రాహుల్ గాంధీని వ్యతిరేకిస్తూ బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భారత ప్రధాని తల్లిని కించపరుస్తూ మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని, ఇది భారతీయ సంస్కృతికి విరుద్ధమని అన్నారు. రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్ర శేఖర్ రెడ్డి, దూడల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, ఉడుగు వెంకటేశం గౌడ్, కట్ట కృష్ణ, పొట్టబతిని బాలరత్నం, గోశిక పురుషోత్తం, లగ్గోని పాండు, దిండు భాస్కర్ గౌడ్, పబ్బతి శేఖర్ గౌడ్, ఎల్లంకి పాండు గౌడ్, చౌట దేవేందర్ గౌడ్, పందుల శరత్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వినాయక నవరాత్రోత్సవాలు



**చౌటుప్పల్, ఆగస్టు 31 (జనం సాక్షి):**
మండల వ్యాప్తంగా గణపతి నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా పట్టణ కేంద్రంలో 18వ వార్డులో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బొజ్జగిరి మార్తమ్మ, మాజీ వార్డు సభ్యుడు కాసోజు గోవర్ధన చారి, బొజ్జ రాజు నరేష్, కామాదుల పోషకాలు, బొజ్జ శివ, మహేష్, నాగార్జున, కాసోజు మధు కుమార్, ఓట్స్ రాజు, వల్లందాస్ యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## 125వ మన్ కీ బాత్ ను వీక్షించిన బీజేపీ నాయకులు

**చౌటుప్పల్, ఆగస్టు 31 (జనం సాక్షి):**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించే 125వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలోని 28, 29వ బూత్‌లలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్ రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు కదారి కల్పన యాదవ్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, జిల్లా మాజీ కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు పర్నే శ్రీనివాస్ రెడ్డి, కదారి ఐలయ్య, ఊదరి రంగయ్య, పర్నే అంజిరెడ్డి, తూర్పునూరి నరసింహ, పల్లె వెంకట్ రెడ్డి, ఎర్రగోని మల్లేశం, పర్నే శేఖర్ రెడ్డి ,బంగారు రమేష్, పోలేపల్లి భాస్కర్, బోసి కృష్ణ, పిల్ల శ్రీధర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయి

**చౌటుప్పల్, ఆగస్టు 31 (జనంసాక్షి):**
రాష్ట్రంలో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని, ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ ఆరోపించారు. మండల పరిధిలోని పంతంగి గ్రామంలో స్థానిక సమస్యలపై డీవైఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో నిధుల లేక అభివృద్ధి కుంటుపడిందన్నారు. పంతంగి గ్రామంలోని 10వ వార్డులో అండర్ డ్రైనేజీ లేకపోవడంతో మురికి నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నార తెలిపారు. సీసీ రోడ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎస్సీ, గౌడ కమ్యూనిటీ హాల్ పనులు అసంపూర్తి ఆగిపోయాయని ఆరోపించారు. కూరగాయల మార్కెట్, గ్రంథాలయం: నిర్మాణాలు పూర్తయిన ప్రారంభానికి నోచుకోకపోవడం లేదని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గుడ్డేటి సూర్జిత్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, గండని లక్ష్మీపతి, నత్తి నరేష్, నక్క లింగస్వామి, రొడ్డ శివకుమార్, రాజ్ పెరియార్, సిద్ధగోని శ్రీకాంత్, బోయ సాయి కిరణ్, నేరడి సన్నీ, బోయ నగేష్, పృథ్వి రాజ్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ చైతన్య స్కూల్లో వినాయక పూజలు

**చౌటుప్పల్, ఆగస్టు 30 (జనంసాక్షి):**
పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్లో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం సతీష్, ఆర్ఐ వెంకటరెడ్డి, శ్వేతాబాన్స్, డీన్ దుర్గాప్రసాద్, అయోధ్య, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియుటిఎస్ ధర్నాకు పిఎంటిఏ సంపూర్ణ మద్దతు

### పిఎంపిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ జిలాని రాష్ట్ర నాయకులు గుర్రాల సోమయ్య



**పెన్ పహాడ్ ఆగస్టు 31 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పి ఆర్ యు టి ఎస్ పిలుపుమేరకు నేడు హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద చేపట్టిన మహా ధర్నాకు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సంబంధించిన పి ఎం టి ఎ సంఘం సంపూర్ణ మద్దతు అందిస్తుందని ఆ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ జిలాని, రాష్ట్ర నాయకులు గుర్రాల సోమయ్య తెలిపారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని హామీ మేరకు వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఎంపీగా పదవి బాధ్యతలు చేపట్టిన రాజకీయ నాయకులకు పెన్షన్ అందిస్తుంటే 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉపాధ్యాయులుగా సేవలందించిన వారికి పెన్షన్ అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు ఇప్పటికైనా ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఉపాధ్యాయులు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు...



# అన్నదానం మహాదానం

పెన్ పహాడ్, ఆగస్టు 31(జనం సాక్షి) :
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని బొడ్రాయి సమీపంలోని వినాయక మండపం వద్ద నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై కస్తాల గోపికృష్ణ విచ్చేసి ప్రారంభించారు. అంతకు ముందుఎస్సై విగ్రహం వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎస్ఐ ను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ భక్తులు భక్తిశ్రద్ధలతో శాంతి జంగా నిర్వహించుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ అన్నప్రసాదాన్ని భక్తితో స్వీకరించాలని, అన్నమును వృధా చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చనగాని రాంబాబు, చామకూరి మహేందర్ , మామిడి సాకేత్, మామిడి మణికంఠ, దండంపల్లి నాగరాజు, చామకూరి శివ, చామకూరి మల్లయ్య, చనగాని వీరస్వామి, దండెంపల్లి సైదులు, దండెంపల్లి దేవేందర్, జంజిరాల రంగయ్య, చామకూరి సైదులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని 33వ వార్డ్ విద్యానగర్ లో శ్రీ చైతన్య స్కూల్ వెనుకవైపు బజారులో సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేశుని విగ్రహం వద్ద ఆదివారం కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్ధి వినాయక కమిటీ సభ్యులు మాట్లాడుతూ తాము మొదటిసారిగా వినాయకునికి విగ్రహాన్ని నెలకొల్పి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విఘ్నాలను తొలగించే వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. నవరాత్రి ఉత్సవాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఉప్పల చంద్రం, కళ్యాణి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 33వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగుల వాసు, నాయకులు కొండపల్లి సాగర్ రెడ్డి, కమిటీ సభ్యులు కొండా అనిల్ కుమార్, పగిడి కోటి, ముత్యాల ఉమేష్, మదూరి ప్రసాద్, గువ్వల సతీష్, భూక్యా సోమన్న, కొండా నరేష్, గవ్వ రవీందర్ రెడ్డి, ధరావత్ రమేష్, వడ్డేల్లి నాగప్రసాద్, గోగుల నిరంజన్, రామడుగు సతీష్, కొండా మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డు అందుకున్న బల్ల నక్షత్రం



**దేవరకొండ, ఆగస్టు 31(జనం సాక్షి)**
ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుందని, బాల బాలికలు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బృహత్తర బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని స్ఫూర్తి సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఆకులపల్లి రమేష్ మంజుల అన్నారు. శనివారం హైదరాబాదులోని సూరవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఆకులపల్లి రమేష్ మంజుల చేతుల మీదుగా దేవరకొండ పట్టణంలోని మొట్టమొదటి ఇంగ్లీష్ మీడియం పాఠశాల సెయింట్ మేరీస్ హై స్కూల్ ప్రిన్సిపల్ బల్ల నక్షత్రం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న ప్రిన్సిపల్ బల్ల నక్షత్రం మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేస్తూ ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దానని, ఉపాధ్యాయులు మొత్తం సమాజానికి బాధ్యత వహిస్తారని అన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించాలని, ఉత్తమ విద్యా బోధనతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు పొందుతారని తెలిపారు. ఈ అవార్డు పొందడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, ఈ అవార్డుతో మరింత ప్రోత్సాహంతో ముందుకెళ్తానని అన్నారు.దేశంలో అత్యున్నత పదవిని అలంకరించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ కూడా ఉపాధ్యాయ వృత్తి ద్వారా రాష్ట్రపతి పదవీ వరకు ఎదిగారని గుర్తు చేశారు.సమాజ పరివర్తనలో విద్య అగ్రభాగాన ఉంటుందని, అలాంటి విద్యను బోధించే ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసి సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు యాక్టర్స్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ రాములు నాయక్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన గుత్తా

డాక్టర్ రాములు నాయక్ మృతి యావత్ దేవరకొండ ప్రజానీకానికి తీరని లోటని,వారి మృతి చాలా బాధాకరమని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలో గత ఎన్నో సంవత్సరాలుగా వైద్య వృత్తిలో అతి తక్కువ ఫీజులతో, కార్పొరేట్ స్థాయికి దీటుగా విశిష్ట సేవలు అందిస్తున్న డాక్టర్ రాములు నాయక్ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదివారం ఉదయం రాములు నాయక్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఆలంపల్లి నరసింహ, పున్న వెంకటేశ్వర్లు, దూదిపాల వేణుధర్ రెడ్డి, వడ్త్య దేవేందర్ నాయక్, నల్లగాసు జాన్ యాదవ్,మహమ్మద్ యూనూస్ తదితరులు పాల్గొన్నారు.
జనం సాక్షి @ దేవరకొండ



## గణేష్ ఉత్సవ కమిటీలు పోలీసుల సూచనలు పాటించాలి

### కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్

**కొండమల్లేపల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి):**
గణేష్ నవరాత్రి ఉత్సవాలు, గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని గణేష్ ఉత్సవ కమిటీలు పోలీసుల సూచనలు పాటించాలని సిఐ నవీన్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నల్గొండ రోడ్డు ముత్యాలమ్మ గుడి ఎదురుగా ఎస్పిఎల్ క్రికెట్ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పిఎల్ క్రికెట్ టీం యూత్ సభ్యులు సిఐను ఘనంగా సన్మానించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు భక్తి శ్రద్ధలు, సాంస్కృతిక కార్యక్రమాలతో తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. కొండమల్లేపల్లి సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముఖ్యంగా విద్యుత్, అగ్ని ప్రమాదం జరగకుండా చిన్న పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని గణేష్ మండప నిర్వాహకులకు సూచించారు. నిమజ్జన యాత్రలు డీజేలకు బదులు చిన్న, చిన్న బాక్సులు పెట్టుకొని భక్తి పరవశంతో నిమజ్జన శోభాయాత్ర నిర్వహించాలని తెలిపారు. వారి వెంట జడ్పీటిసి మాజీ సలహాదారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి, ఎస్పిఎల్ క్రికెట్ టీం యూత్ సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు.

## ఇండియన్ ఎన్విరాన్మెంట్ సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షుడిగా జిట్టగోని వెంకటేశం



**మునుగోడు ఆగస్టు31(జనం సాక్షి):**
ఇండియన్ ఎన్విరాన్మెంట్ సోషల్ ఫోరం నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా మునుగోడు మండల కేంద్రానికి చెందిన జిట్టగోని వెంకటేశం ను నియమిస్తూ ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్,ప్రధాన కార్యదర్శి తోట నరసింహా చారిలు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ (ఐఈఎస్ఎఫ్) ఇండియన్ ఎన్విరాన్మెంట్ సోషల్ ఫోరం అనే పర్యావరణ ఉద్యమ సంస్థకు అభివృద్ధిలో తోడ్పాటు ఉంటానని,పర్యావరణ పరిరక్షణ సమాజ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.



## కాంగ్రెస్ లో సేవాదళ్‌కు ఘనమైన చరిత్ర

### రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతాం

### మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

**భువనగిరి, ఆగస్టు 31(జనంసాక్షి)**
కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ విభాగానికి ఘనమైన చరిత్ర ఉందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేంతవరకు సేవాదళ్ నిరంతరం పోరాడుతుందని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. ఆలిండియా సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ , రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశానుసారం సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ అధ్వర్యంలో ఆగష్టు మాసం చివరి రోజు సందర్భంగా భువనగిరి మున్సిపల్ పట్టణంలోని సీతానగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ అభివృద్ధికి ముందుండి పని చేస్తుండన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి వాడలో జెండా ఆవిష్కరణలు కావిస్తూ,హర్ గావ్,హర్ గల్లీ నినాదంతో సేవాదళ్ ముందుకెళుతుందని అదే స్ఫూర్తితో భారత స్వాతంత్రం కోసం బ్రిటిష్ పై పోరాటం చేసి దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశ సమగ్రత ఐక్యతను కాపాడదానికి ప్రాణాలు అర్పించినారని, అలాంటి కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీని దేశ ప్రధాని చేయడానికి దేశంలో ఉన్న సేవాదళ్ ముఖ్య ఉద్దేశ్యమని, దేశంలో ఉన్న సేవాదళ్ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఓటు చోరీకి బీహార్ లో స్పందన చూసి బిజెపి వాళ్లు దాడి చేయడం అమానుషం కావున మనమందరం కలిసికట్టుగా ఎదుర్కొనే రోజులు ముందు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన రూ"500లకే గ్యాస్, ఉచిత బస్, ఇందిరమ్మ ఇల్లు, రైతులరుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పది లక్షల ఆరోగ్య భీమా, ఆరోగ్య అనేక సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన ఇంటింటికి తెలియజేయుటలో ప్రతి సేవాదళ్ కాంగ్రెస్ కార్యకర్త ముందుండి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, టౌన్ సేవాదళ్ అధ్యక్షులు ఠాకూర్ ప్రకాష్, మండల బ్లాక్ సేవల అధ్యక్షులు బత్తిని జితేందర్, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కవిత, ఉడుత రమేష్, గోపే శివ, చేగూరి అమరేందర్, సిరిపంగ ప్రశాంత్, కానుగుంట్ల శశి, సాయి, కార్తీక్ వేషాల ఉమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## మూడవత్ దుల్య నాయక్ మృతి బాధాకరం

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**చందంపేట ఆగస్టు 31(జనంసాక్షి)**
చందంపేట మండలం బండమీది తండాకు చెందిన రిటైర్డ్ %ా×% మూడవత్ దుల్య నాయక్ మృత బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం ఇటీవల మరణించిన దుల్య నాయక్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం దుల్య నాయక్ కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుల్య నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దుల్య నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల కార్యదర్శి కేతావత్ శంకర్,రమావత్ మోహన్ కృష్ణ, మకాం చంద్రమౌళి, పోలగొని సత్యనారాయణ, రమేష్ నాయక్,శోభన్, తదితరులు ఉన్నారు.

## సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**మునుగోడు ఆగస్టు31(జనంసాక్షి):**
సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రం లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గణనాథునికి పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పగిడి శిరీష కృష్ణమూర్తి,ప్రజ్ఞాపురం నాగమణి శివకృష్ణ,కిన్నెర సుష్మ కిషోర్,సికినమెట్ల అనిత భాస్కర్,జంపాల ముత్తయ్య,జంపాల మారయ్య, కీర్తి,సంగీత, పద్మ,దోమలపల్లి శ్రీను, దోమలపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# గుండె ఆగిపోతోంది.. జాగ్రత్త

- ఇటీవల కాలంలో అధికమవుతున్న గుండెపోటు మరణాలు
- శారీరక శ్రమ వ్యాయామం తప్పనిసరి అంటున్న వైద్యులు
- అధిక స్టెరాయిడ్స్ వాడకంతో గడ్డ కడుతున్న రక్తం
- ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ భరత్ సింగ్



**కొండమల్లేపల్లి, ఆగస్టు 31 (జనంసాక్షి):** మారుతున్న జీవనశైలి ఒత్తిడి తదితర కారణాలతో ఇటీవల కాలంలో గుండెపోటు మరణాలు అధికమవుతున్నాయని శారీరకశ్రమ లేకపోవడం ఉబకాయం వంటివి తోడై అధిక రక్తపోటుకు దారి తీస్తున్నాయని ఫలితంగా చిన్న వయసులోనే గుండెపోటు వస్తోందని గుండెపోటు బాధితులకు మొదటి గంట సమయం చాలా కీలమని ఈ సమయంలో సరైన వైద్యం అందితే కోలుకునేందుకు ఆస్కారం ఉంటుందని అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ ఎంబిబిఎస్ ఎండి డాక్టర్ భరత్ సింగ్ గుండెపోటు మరణాలపై ప్రత్యేకంగా మాట్లాడుతూ ఇటీవల గుండెపోటు మరణాలు భయంకరంగా పెరుగుతున్నాయని శారీరకంగా ఫిట్‌గా కనిపించే యువకులు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేనివారు సైతం ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలి పోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. గుండెపోటు మరణాలకు భారత్ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందని ప్రపంచవ్యాప్తంగా ఏటా కోట్ల మంది గుండెపోటుతో మరణిస్తుంటే అందులో భారత్‌లోనే 25 శాతం మంది ఉంటున్నారని వీరిలో 40 ఏళ్లలోపు వారు అధికంగా ఉంటున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే ప్రతి 38 సెకన్లకు ఒకరు గుండెపోటుతో మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గుండె మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవమని గుండె శరీరంలో ఛాతీ ఊపిరితిత్తుల మధ్య ఉంటుందని గుండె ఆక్సిజన్, పోషకాలని రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకి సరఫరా చేస్తుందన్నారు. మారిన జీవనశైలి, ఆహార అలవాట్ల వల్ల ప్రస్తుతం వయస్సు, లింగ భేదంతో సంబంధం లేకుండా చాలా మందిలో గుండె సంబంధిత సమస్యలు ఎక్కువ అవుతున్నాయని ప్రతిరోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉన్న యువతలో కూడా అకస్మాత్తుగా గుండెపోటు రావడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్న విషయం అని అన్నారు. గుండెలోని రక్తనాళాల్లో బ్లాక్‌లు వల్ల రక్త ప్రసరణకు అవరోధం ఏర్పడుతుందని ఈ కారణంగా రక్తాన్ని గుండె సరిగా సరఫరా చేయలేకపోతుందని దీని ఫలితంగా గుండెపోటు వస్తుందన్నారు.

**గుండెపోటు రావడానికి గల కారణాలు:**



అస్తవ్యస్తమైన జీవన విధానం ఆహారపు అలవాట్లు ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణం లేకపోవడం గుండెపోటుకు ప్రధాన కారణాలుగా చెప్పారు. వయసు పెరగడం, కొలెస్ట్రాల్ ఎక్కువవడం, వారసత్వంగా వచ్చే అనారోగ్య సమస్యలు, మధుమేహం, అధిక రక్తపోటు, అధిక బరువును కలిగి ఉండడం, శారీరక శ్రమ, వ్యాయామం చేయకపోవడం, వృత్తిపరమైన, వ్యక్తిగత ఒత్తిడి వలన, ధూమపానం, మద్యం సేవించడం, అధిక కొవ్వు పదార్థాలు, ప్రోటీన్స్ తగ్గుదల, మసాలా ఆయిల్ ఫుడ్స్ అతిగా వాడడం మైదాతో చేసిన ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల తొందరగా గుండెపోటు వచ్చే అవకాశం ఉందన్నారు. కొంతమంది బీపీ, షుగర్ ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా ఉంటున్నారని ఆహారపు నియంత్రణ లేకపోవడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం ఈ కారణాలతో ఆకస్మిక గుండెపోటు కేసులు పెరుగుతున్నాయని ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోతే భవిష్యత్తులో గుండెపోటు మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందన్నారు.రెండు రోజుల క్రితం దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎన్ రాములు నాయక్ గుండె నొప్పితో మరణించడం అత్యంత బాధాకరమన్నారు. చెన్నైలో కూడా ఓ విషాద ఘటన జరిగింది. 39 ఏళ్ల కార్డియాక్ సర్జన్ డాక్టర్ గ్రాడ్లిన్ రాయ్ విధుల్లో ఉండగానే గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందడం ఆందోళనకరమన్నారు. కార్డియాలజీపై లోతైన అవగాహన ఉన్న, ఎప్పుడూ జాగ్రత్తలు పాటించే ఒక కార్డియాక్ సర్జన్ గుండె పోటుతోనే మృతి చెందడం వైద్య వర్గాలను షాక్‌కు గురి చేసింది. యువతలో పెరుగుతున్న హార్ట్‌అటాక్ కేసులకు ప్రధాన కారణాలు ఒత్తిడి, ఎక్కువసేపు పని చేయడం, అనారోగ్యకర జీవనశైలి అని అన్నారు. కొందరు నిద్ర, రెస్ట్ లేకుండా డబుల్ షిఫ్ట్‌లలో పని చేయడంతో గుండెమీద తీవ్ర ఒత్తిడి పడుతుందంటున్నారు. అలాగే వ్యాయామం లేకపోవడం, ఆహారం తినే వేళల్లో మార్పులు, టెన్షన్‌తో కూడిన జీవనశైలి కూడా హార్ట్‌అటాక్స్‌కు దారి తీస్తున్నాయని డాక్టర్ భరత్ సింగ్ హెచ్చ రించారు.

**గుండెపోటు యొక్క నివారణకు చర్యలు**

మధుమేహం, కొలెస్ట్రాల్ నియంత్రణలో పెట్టుకోవాలని డయాబెటిస్ అధిక కొవ్వు గల వ్యక్తులకు గుండెపోటు వచ్చే ప్రమాదం 2-3 రెట్లు ఎక్కువ అన్నారు. ధూమపానం మానేయాలని గుండెపోటుకు ప్రధాన కారణమైన ధూమపానం మానేస్తే బీపీ గుండె సంబంధ వ్యాధులు దరిచేరవన్నారు. శారీరక శ్రమ, వ్యాయామం తప్పనిసరి అని రోజుకూ 30 నిమిషాలు లేదా వారంలో కనీసం 150 నిమిషాలు వ్యాయామం చేయడం వల్ల గుండె ఆరోగ్యం, పనితీరు పెరిగి గుండె ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చు అన్నారు. ప్రతి రోజూ ఆహారంలో వివిధ రకాల పండ్లు, కూరగాయలు నట్స్, డ్రై ఫ్రూట్స్, మొలకలు వంటి వాటిని తీసుకుంటూ ఉండాలని ఇందు లో కొవ్వు తక్కువగా విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయన్నారు. ఫాస్ట్ ఫుడ్స్, శీతల పానీయాలు, కేలరీలు ఎక్కువగా, పోషకాహారం తక్కువ వంటి వాటిని పరిమితంగా తీసుకోవడం మంచిదన్నారు. వృత్తిపరమైన వ్యక్తిగత ఒత్తిళ్లు అధికంగా ఆలోచనలు చేయడం మానేయాలన్నారు. రోజులో కనీసం 7-8 గంటల పాటు నిద్రించడం వల్ల గుండె పోటు వచ్చే ముప్పును తగ్గించుకోవచ్చు అని వేరు శెనగ నూనె, కొబ్బరి నూనెలను తగిన మోతాదులో తీసుకోవాలన్నారు. ధూమ మద్యపానం అలవాటు తగ్గించుకోవాలని ఆహారపు అలవాట్లను మా ర్చుకోవాలని మాంసాహారం తక్కువ తినాలని కూరగాయలు, ఆకుకూరలు, పండ్లకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ భరత్ సింగ్ సూచించారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

**యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ**

**సంస్థాన్ నారాయణపురం. ఆగస్టు 31 ( జనంసాక్షి):** గ్రామపంచాయతీ మరియు మండల పరిషత్ ఎన్నికల్లో సమీపిస్తున్నందున నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండీ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో నియోజకవర్గంలో శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శాసనసభ్యుల గారి ఆదేశానుసారము ప్రజాపాలనలో భాగంగా అనేక సంక్షేమ సామాజిక కార్యక్రమాలు చేపట్టటం ప్రజలకు అందివ్వడం జరుగుతుంది. ఇందులో భాగంగానే ఆరు గ్యారెంటీలను అమలుపరుస్తూ నిరంతరం అణగారిన వర్గాలు రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని ఇందులో భాగంగా లిమహాలక్ష్మి పథకము, గృహజ్యోతి, రైతు భరోసా, మరియు ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీలి లాంటి గొప్ప పథకాలతో ప్రజల ఆదరణ పొందిన కాంగ్రెస్ పార్టీని గెలిపించు విధంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయము చారిత్రాత్మకమైన విషయమని యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ మాట్లాడుతూ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కరెంట్ తు రమేష్ నాయక్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు. బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తపల్లి యాదయ్య, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,బీసీ సంఘం అధ్యక్షులు మారగోని శంకర్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరగొని యాదయ్య, నాయకులు ఉప్పల రాజయ్య, అంతటి స్వామి గౌడ్, బద్దుల యాదగిరి యాదవ్, దుర్గం వెంకటేష్, వలిగొండ శంకరయ్య, సింగం కృష్ణ, గునిగంటి రాజు గౌడ్, ఎండి వాజిద్, ఎండి హర్షద్. తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**చండూరు, ఆగస్టు 31 ( జనం సాక్షి ) :** భారత ప్రధాని నరేంద్ర మోదీ మాతృమూర్తి పై అసభ్యకరమైన పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఆదివారం చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక మెయిన్ సెంటర్ లో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పందుల సత్యం గౌడ్ మాట్లాడుతూ ఇటీవల బీహార్ లో కాంగ్రెస్ చేపట్టిన ర్యాలీ లో జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ పేపర్ లో రాయలేని అసభ్య పదజాలంతో ప్రధాని మోదీ మాతృ మూర్తిని దూషించి, తిరిగి కనీసం ఆ మాటలను ఖండించకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాహుల్ గాంధీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, జిల్లా పార్టీ నాయకులు అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, బోడ ఆంజనేయులు, పేర్ల గణేష్, ఇరిగి ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, తడకమళ్ళ శ్రీధర్, యువమోర్చ నాయకులు దోటి శివ, ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్, పల్లెగోని చంద్రమౌళి, కారింగు విజయ్, కోశాధికారి మంచుకొండ సాగర్, జిట్టగోని రాము, దోటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి నాథుని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి..

**చింతపల్లి, ఆగస్టు 31(జనంసాక్షి)** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి,సూరేపల్లి. నందా చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సన్నిధిలో బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన న్యాయమూర్తికి చింతపల్లి ఆలయ ట్రస్ట్ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సాయి పూజ అనంతరం ట్రస్ట్ సభ్యులు శాలువా తో సన్మానం చేసి సాయి చిత్రపటాన్ని అందజేశారు. గోమాతను దర్శించుకున్నారు. అనంతరం దేవరకొండలో జరిగే పర్యటనకు బయలుదేరారు. వారి వెంట దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి , చింతపల్లి తహసిల్దార్ రమాకాంత్ శర్మ,సాయి సన్నిధి చైర్మన్ మంచికంటి. ధనుంజయ, పుల్లారెడ్డి ,తడకమల్ల. శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.



# నిస్వార్థ సేవకు ఘన సన్మానం



**ఖమ్మం, (జనంసాక్షి):**
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, డిప్యూటీ డైరెక్టర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఖమ్మం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలి పలుకులు తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు చదివి వినిపించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు , మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖలో కస్తాల సత్యనారాయణ అందించిన సేవలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించటానికి అహర్నిశలు కృషి చేశారని అభినందించారు. సంఘాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన సత్యనారాయణ వ్యవసాయం పట్ల కుటుంబ బంధాలకు ఎక్కువగా విలువలు ఇచ్చే వారిని తెలిపారు. కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారిగా విశేషమైన సేవలు అందించారని, విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దటంలో ఘననీయమైన పాత్ర వహించారని భవిష్యత్తులో ఇదే సేవా గుణాన్ని కొనసాగించాలని చెప్పారు. సన్మాన గ్రహీత కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో తమకు సహకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, షెడ్యూల్ క్యాస్ట్ జిల్లా కార్యాలయ సిబ్బందికి, వసతి గృహ సంక్షేమ అధికారులకు, తమ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన ఉద్యోగ విధి నిర్వహణలో తన కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదని, అర్ధాంగి వసంత తమ కుమారులను, కోడళ్లను, తమ అన్న వదినలను, బావ కొండబాల కోటేశ్వరరావు సహకారం, బావమరిది సహకారం ఎప్పటికీ గుర్తుంచుకుంటానని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంఘం వెంకట పుల్లయ్య, మహేష్, టీఎన్జీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదేన శ్రీనివాసరావు, రాష్ట్ర బాధ్యులు జయపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, కస్తాల వెంకటేశ్వరరావు, టీజీవో జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్, టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్, టి సి ఓ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్, టీజీవో అసోసియేటర్ ప్రెసిడెంట్ భానోతు దస్రు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు అమర్నేని రామారావు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధిపతి రవిబాబు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గుడికందుల జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ నారి విజయలక్ష్మి, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా ఖజానా ఉపసంచాలకులు వెంటపల్లి సత్యనారాయణ, డిఎం సివిల్ సప్లై అధికారిని శ్రీలత కనపర్తి వెంకటేశ్వర్లు, మైనార్టీ డిపార్ట్మెంట్ ఆర్ సి ఓ అరుణ కుమారి, కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు, రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, టిజిఓ మహిళా అధ్యక్షురాలు జి ఉషాశ్రీ, కార్యదర్శి పి సుధారాణి, రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటపతి రాజు, ప్రస్తుత జిల్లా అధ్యక్షులు రాజేష్, తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్ డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరస్వామి, పి ఆర్ టి ఓ జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వెంగళరావు, తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుబ్బయ్య, స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, ఆల్ పెన్షనర్ యూనియన్ జిల్లా బాధ్యులు యుగంధర్, పి ఆర్ టి యు పెన్షనర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు, వై.వి, జి జి ఎల్ ఏ జిల్లా అధ్యక్షురాలు ప్రమీల రాణి, కార్యదర్శి నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు నయం పాషా జిల్లా బాధ్యతలు గణేష్ శంకర్ తెలంగాణ జూనియర్ లెక్చరర్ లెక్చరర్స్ అసోసియేషన్-711 మోదుగు వెంకటేశ్వర్లు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లా కృష్ణార్జునరావ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్ డి ఎల్ పి ఓ రాంబాబు సూరంపల్లి రాంబాబు రమేష్ డాక్టర్ హరీష్ మంజుల శారద అరుణకుమారి బాలాజీ వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు తాజుద్దీన్ నాగేంద్ర కుమారి, వెక్కిరాల శ్రీనివాస్, నెల్లూరీ నాగేశ్వరరావు కంభం తిరుపతిరావు, వెంకటరెడ్డి, అస్లాం, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





## గ్రామపంచాయతీల సమస్యలను పరిష్కరించాలి

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు : దుగ్గి బ్రహ్మం**

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి : హుస్సేన్**



**హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు 31 (జనంసాక్షి):**
గ్రామాలలో ప్రజా సమస్యలను పరిష్కరించలేక నిధులు లేవనే సాకుతో అధికారులు చేతులెత్తే సారని ప్రత్యేక నిధులు కేటాయించి పలు వార్డులలో బురదమయంగా ఉన్న రోడ్లు, మురుగు కాలువ లకు , మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సర్వే నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిసి రోడ్లు వార్డులలో డ్రైనేజీ లేక రోడ్లపైనే నీరు నిలిచి దోమలు విపరీతంగా ఉన్నాయని, గ్రామాలలో వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్నారని, డ్రైనేజీల పుడిక తీసి నెల రోజులు అవుతున్న ఇంతవరకు చెత్త కుప్పలు ఎత్తలేదని, ఇటీవల కురిసిన వర్షాలకు విపరీతంగా దోమలు వచ్చాయని గ్రామంలో దోమల మందు స్ప్రే చేయాలని అన్నారు. గ్రామంలో కుక్కలు విపరీతంగా ఉండి పిల్లలను పెద్దలను కాటు వేస్తున్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు. అలాగే గ్రామంలో కోతుల బెడద విపరీతంగా ఉందని ఇంట్లో నుండి బయటికి వెళ్లాలంటే పిల్లలకు పెద్దలకు కోతులతో భయపడాల్సి వస్తుందన్నారు. నీళ్లు కూడా సక్రమంగా రావట్లేదని అధికారులు స్పందించి గ్రామంలో మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున గ్రామ ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి సిద్దెల వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు చందాల బిక్షం, తిరపయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**బిజెపి గిరిజనా మోర్చ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసిన కామేపల్లి పోలీసులు**

**గిరిజన మోచ్చ రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య శీను నాయక్**



**కామేపల్లి,ఆగస్టు31(జనంసాక్షి):**
కామేపల్లి మండలం కేంద్రంలో కామేపల్లి పోలీసులు అక్రమ అరెస్టుతో ఉద్యమాల్ని ఆపలేరు అని బిజెపి గిరిజన మోచ్చ రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య శ్రీను నాయక్ అన్నారు
బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ తలపెట్టిన ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ కార్యర్తలు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ.దేశ ప్రధాని ప్రధాని నరేంద్ర మోదీని, వారి తల్లిని దూషించడాని తివ్రాంగా ఖండిస్తు తున్నాము తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చ అధ్వర్యంలో హైదరాబాద్ లో తలపెట్టిన ధర్నా నిరసన కార్యక్రమానికి వెళ్ళుతున్న గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా శీను నాయక్ ని కామేపల్లి మండల బిజెపి నాయకులను ఆదివారం తెల్లవారు జామున ఉదయం నాలుగు గంటలకే హౌజ్ అరెస్టు చేసి కామేపల్లి పోలీసు స్టేషన్ కు తరలించడం జరిగింది. ముందస్తు అరెస్టుపై గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా శ్రీను నాయక్ తివ్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన మండిపడ్డారు.
బిహార్‌లో.... రాహుల్ గాంధీ సభలో కాంగ్రెస్ కార్యకర్తలు అరుస్తూ మోదీని,వారి తల్లిని దూషించడం రాహుల్ గాంధీ రాజకీయాలు మరింత దిగజారిపోయాయని, బిహర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ నేతలు ఇలా నరేంద్ర మోడి తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు.రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.
బిహార్,పశ్చిమ బెంగాల్,అస్సాం రాష్ట్రాలలో అక్రమంగా చొరబడిన బంగ్లాదేశీయుల ఓట్లను తొలగిస్తే కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఇబ్బందో రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టు తో ఉద్యమాన్ని ఆపలేరని బిజెపి మండల అధ్యక్షుడు రామారావు నాయకులు రమణయ్య బాలకృష్ణ పోలూరు రామచంద్రయ్య భద్రయ్య.బసవయ్య ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు వారు తెలిపారు అరెస్టయినా నాయకులను బేశరత్తుగా విడుదల చేయాలని కార్యకర్తలు పోలీస్ అధికారులను విజ్ఞప్తి చేశారు.

# అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్





**కామేపల్లి,ఆగస్టు31(జనం సాక్షి):-**
మహాగణపతి నవరాత్రుల ఉత్సవం సందర్భంగా కామేపల్లి పండితాపురం గ్రామంలోని రామాలయంలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించారు ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేతులమీందగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వందలాది మంది తరలివచ్చి అన్నదాన స్వీకరించారు అన్నదానం చేయడం చాలా గొప్పది అన్నారు.మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి న తదనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దాదాపు 130 సంవత్సరముల క్రితం ప్రారంభించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు దేశ ప్రజల సమైక్యతకు స్వాతంత్ర ఉద్యమకాంక్షకు ప్రతీకగా నిలిచిపోయాయని, నాటినుండి నేటి వరకు ఏటేటా గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రతి పల్లెలో నగరాలలో భారీ మండపాలతో,భారీ విగ్రహాల సెట్టింగులతో యువకులు అత్యుత్సాహంగామా చేసి పాల్గొంటున్నారని తెలిపారు. గణపతి నవరాత్రుల కార్యక్రమాలను శాంతియుతంగా సుహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని,ప్రతి ఒక్కరికి ఆ గణనాథుని ఆశీర్వాదాలు కలిగాలని, గ్రామాలలో వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలతో పచ్చని పైర్లతో కళకళలాడాలని, భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో గుంటుపల్లి వెంకట్రావు, దిండిగల శబరినాథ్,భూక్య నాగేంద్రబాబు,జక్కంపూడి వెంకటేశ్వర్లు,శీలం పుల్లయ్య,జన్నారపు లింగయ్య,తోటకూర నరసింహారావు, పగిడిపల్లి రాములు దొడ్డ శ్రీను ఎర్రగడ్డ చంద్రయ్య,కత్రోజ్ రామయ్య, దేరంగుల తిరపయ్య, కే నరసింహారావు,నాగండ్ల పిచ్చయ్య చింతల వెంకటేశ్వర్లు,దుద్దుకూరి ఉపేందర్,గంట శ్రీను పబ్బతి నరసింహారావు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు భారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

---

### తెలంగాణ ఉద్యమకారులకి కాంగ్రెస్ పార్టీ

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**అమలు చేయాలని కోరుతూ రాహుల్ గాంధీ కి లేఖ: తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం**





**ఖమ్మం , ఆగష్టు 31 (జనంసాక్షి)**
ఖమ్మం నగరం లో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు లోక సభ ప్రతిపక్ష నాయకుడు , సీనియర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పోస్ట్ కార్డ్ పై మన తెలంగాణ ఉద్యమ కారుల కి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైనా ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడికి 250 చ: గ: స్థలాన్ని ,గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు నగదుని ,పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని తమ మానిఫెస్టో లో పొందుపరిచి ఈ హామీలను అమలుచేయాలని రాసి పోస్ట్ బాక్స్ లో వేయడం జరిగింది ఉద్యమ కారులు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చే విధంగా రాహుల్ గాంధీ ప్రత్యేకంగా చొరవచూపి సహకరించాలని పోస్ట్ కార్డుల ద్వారా విన్నవించినట్లు వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా కే .వి. కృష్ణారావు ,ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్ ,పగడాల నరేందర్ , బచ్చల పద్మచారి , షేక్ నాగులు మీరా , సయ్యద్ బురాన్, బాలిని భాస్కర్ రెడ్డి,భూక్యా శ్రీనివాస్ నాయక్ ,బాథావత్ రాంబాబు, గోపయ్య గౌడ్, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి,అజ్మీరా వీరన్న, యాకూబ్, పెళ్ళూరు విజయ్ కుమార్,అల్లిక సంతోష్ యాదవ్, రెడ్డబోయిన వరలక్ష్మి, కొరివి ధనలక్ష్మి, నారపొంగు సైదులు ,కడియాల వెంకటి,లంజపెల్లి బాబు,నాగేశ్వరరావు, కామని అనంత లక్ష్మి, ధనలక్ష్మి, స్వరూప, కమలమ్మ,ఆకారపు కృష్ణవేణి, యాకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

---

## పలు మండపాల్లో అన్నదాన కార్యక్రమంను ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ







**ఖమ్మం , ఆగష్టు 31 (జనంసాక్షి)**
ఖమ్మం నగరం లోని పలు గణేష్ మండపాల వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల ను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు.తొలుత 48వ డివిజన్ పరిధిలోని శ్రీ కాణిపాక విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఆయన అనంతరం 20 వ డివిజన్ పరిదిలో నీ ఎస్.బి. ఐ.టి.కళాశాల రోడ్ లో గల రామచంద్ర నగర్ గణేష్ నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజలలో పాల్గొని అటు తరువాత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ మట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించిన ఆయా కమిటీ ల వారిని అభినందించారు.ఇటువంటి కార్యక్రమాల వల్ల ఐక్యతా భావం పెంపొందుతుందన్నారు. భవిష్యత్ లోనూ ఇటువంటి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు జస్వంత్ , ఆయా కమిటీ ల బాద్యులు మహంకాళీ మల్లిఖార్జున రావు, కనకం రామకృష్ణ, కేశగాని రవి, గంగవరపు శ్రీనివాస రావు, గుజ్జుల వెంకట రెడ్డి, మహేష్, వెంకటేశ్వర్లు , రాము, అనీల్ ,గాడిపర్తి లక్ష్మినారాయణ, గాడిపర్తి వెంకటరామారావు ,బ్రహ్మ,పార్ధు, రమణ, లింగయ్య, ధనుంజయ్, రామచంద్ర నగర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

---

# ఓటరు జాబితా ముసాయిదాపై ఫిర్యాదుల వెల్లువ

### సామాజిక కార్యకర్త కాటినేని శ్రీనివాసరావు

**పెనుబల్లి, ఆగస్ట్31(జనం సాక్షి)**
పెనుబల్లి మండలంలో మండల పరిషత్ అధికారులు స్థానిక ఎన్నికల కోసం తయారు చేసిన ఓటర్ల జాబితా ముసాయిదా గందరగోళానికి దారితీసిందని సామాజిక కార్యకర్త కాటినేని శ్రీనివాసరావు ఆరోపించారు, గ్రామంలోని నివాస గృహాల వరుస క్రమంలో ఓటర్ల జాబితాను తయారు చేయాలని స్పష్టమైన నియమం ఉంది,కానీ అధికారులు ఒక క్రమ పద్ధతిని పాటించలేదని అన్నారు. వీరి చర్యల వలన ఒక వార్డులో ఉండాల్సిన ఓటరు మరో వార్డుకు బదిలీ అయ్యారు, నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోలేదని అర్థమవుతోందని అన్నారు, స్థానిక అధికారులు తయారు చేసిన ముసాయిదాపై ఆరోపణలు, ఫిర్యాదులు,అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు,ఓటర్ల జాబితాను ఎలా తయారు చేయాలో నిర్దిష్టమైన ఎన్నికల నియమావళి ఉంది. అయినప్పటికీ ఆ నియమాలను అమలు చేయలేదని తమ ఇష్టానికి అనుగుణంగా తమ వార్డు ప్రతినిధిని ఎన్నుకొనే ఓటర్ల రాజకీయ హక్కులకు భంగం కల్గే విధంగా తయారు చేయడం విమర్శలకు దారి తీసిందని ఆరోపించారు,ఎటువంటి జంకూ బొంకూ లేకుండా ఇష్టానుసారం మార్పులు ( జబ్లింగ్ ) చేయడంలో అధికారుల ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. స్థానిక అధికారులకు జిల్లాస్థాయి అధికారులు ఇచ్చిన శిక్షణ ఏమైందో బోధపడటం లేదన్నారు, ప్రధానంగా ఫిర్యాదులన్నీ జాబితా కూర్పు పైనే ఉన్నాయి.మండలంలోని చాలా గ్రామపంచాయతీల నుంచి ఇప్పటికే అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు, ఎన్నికలు పార్టీలకతీతంగా జరుగుతున్నప్పటికీ స్థానిక ఎన్నికలను రాజకీయ పార్టీలు ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాయో అధికారులకు తెలుసు. ఓటింగ్ కూడా ఎంత ఉద్రిక్తంగా ఉంటుందో కూడా తెలియని విషయం కాదు.



గ్రామపంచాయతీలలో ప్రతి వార్డు వారిగా ఎన్నిక జరుగుతుంది. వార్డుల వారీగానే ఎన్నికల జాబితా తయారవుతుంది. అందుకే ప్రతి వార్డుకు తయారు చేసే ఓటర్ల జాబితా పొరపాట్లకు తావు లేకుండా ఉండాలి.సెప్టెంబర్ రెండో తేదీన తుది జాబితా నాటికైనా అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని ఎటువంటి రాగద్వేషాలకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితా వెల్లడవుతుందేమోనని వేచి చూడాలి.

---

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గాలి కొండలు గౌడ్



**గుర్రంపోడు: ఆగస్టు 31(జనంసాక్షి)**
గుర్రంపోడు మండలం గ్రామపంచాయతీలో జంగాల కాలనీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్యను ఏర్పాటు చేశారు. గాలి కొండలు గౌడ్ , పాల్గొనిఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు,, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన , గాలి కొండలు గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు బొజ్జ గణపయ్యకు ప్రార్ధన, గణపతి సంకల్పం కలశపూజ, వినయ అష్టోత్తర శత నామవళి మంత్రాలు చదువుతూ వినాయక వ్రత కథను వివరించారు. వినాయక స్వామి వారికి తీర్థ నైవేద్య ప్రసాదాలు సమర్పించారు ఈ సందర్భంగా గాలి కొండలు గౌడ్ , మాట్లాడుతూ విగ్నేశ్వరుని విఘ్నాలు తొలగి మమ్ములను చల్లగా దీవించాలని కోరుతూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని పాడి పంటలు బాగా పండాలని స్వామివారి అనుగ్రహం గుర్రంపోడు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు,ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో పోలేపల్లి మల్లేష్ వోడ్డగొని మల్లేష్ గౌడ్, సంతోష్ మదు మణి, నరేష్, సాయి, లోకేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఊరేగింపులకు డీజేకీ అనుమతులు లేవు

**చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు : చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షేక్ నాగుల్ మీరా**



**చింతకాని , ఆగస్టు 31 (జనంసాక్షి):** చింతకాని మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనానికి డీజేకి ఎటువంటి అనుమతులు లేవని ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజేను పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగుల్ మీరా హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుని నిమజ్జన ఊరేగింపులో రాజకీయాలకు సంబంధించిన పాటలుగాని, పెద్ద పెద్ద సౌండ్ బాక్సులతో ప్రజలకు ఇబ్బంది కలిగించినా, గొడవలు పెట్టుకున్న చట్టపరంగా తీసుకుంటా మన్నారు. నిమజ్జనానికి కేటాయించిన సమయంలోనే మాత్రమే ఊరేగింపును ముగించు కుని నిమజ్జనాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన, బైకులతో రేసులు చేసిన, డీజేలను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కొనసాగాలని మండలం మొత్తం పోలీస్ శాఖ పరిరక్షణలో ఉందని ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని ఎస్ఐ కోరారు.

## రాహుల్ గాంధీ క్షమాపణ వెంటనే చెప్పాలి

**నరేంద్ర మోడీ మాతృమూర్తి పైన రాహుల్ గాంధీ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలనీ తీవ్రంగా ఖండిస్తున్నాం:బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి**



**చింతకాని , ఆగస్టు 31 (జనంసాక్షి)** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి పైన రాహుల్ గాంధీ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలనీ తీవ్రంగా ఖండిస్తూ చింతకాని సెంటర్ లో బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యం లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయాలి అని ప్రయత్నిస్తుండగా పోలీసులు రంగ ప్రవేశం చేసి బిజెపి నాయకుల్ని అడ్డుకొని అరెస్ట్ చేసారని బిజెపి నాయకులూ అన్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి మాట్లాడుతూ తల్లి ఎవరికైనా తల్లి అని,ఒక తల్లిని తిడితే ఊరుకునే ప్రసక్తే లేదు,బీహార్ రాష్ట్రంలో జరగబోయే ఎలక్షన్లో బిహార్ ఓటర్ల జాబితాపై కాంగ్రెస్ వాళ్ళు ఓటరు జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారు,మరి రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ ఓట్ల ద్వారా గెలవలేదా అని బీజేపీ ఆరోపించింది,దీనిపై కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి మోడీ అమ్మని విమర్శిస్తూ నోటికి వచ్చిన విధంగా దూషించడం సరికాదు అని రాహుల్ గాంధీ క్షమాపణ వెంటనే చెప్పాలి గోపి అన్నారు. పోలీసుల తీరును, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు గుగులోత్ నాగేశ్వరరావు , ప్రధాన కార్యదర్శులు గోదా మంగయ్య, ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, యువ మోర్చా మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి, బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**సామాజిక కార్యకర్త రాయపూడి మురళీకృష్ణ**

**హాలియా ఆగస్టు 31 జనంసాక్షి :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సామాజిక కార్యకర్త రాయపూడి మురళీకృష్ణ అన్నారు ఆదివారం నాడుఏకల్ గ్రామోత్తన్ ఫౌండేషన్ ఐ.వి.డి-హాలియా. ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హాలియ -ఐ.వి.డి ప్రెసిడెంట్ శ్రీ రాయప్రోలు మురళీకృష్ణ శర్మ గారు మాట్లాడుతూ ఏకల గ్రామోత్తన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుండి హాలియా పరిసర ప్రాంత ప్రజలకు కుట్టు మిషన్, కంప్యూటర్ కోర్సులు నేర్పడంతో పాటు గ్రామాలలో సేంద్రియ వ్యవసాయం గురించి రైతులకు తెలియజేస్తుంది .మరియు ప్రతి సంవత్సరము మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపడుతుంది .ఈ సంవత్సరము దాదాపు రెండువేల మొక్కలు పంపిణీ చేయడం జరిగింది అని తెలియజేయడం జరిగింది. ఈ సంవత్సరం నుండి కొత్తగా సెంటర్ యందు బ్యూటిషన్ కోర్స్ కూడా మహిళల కోసం ఏర్పాటు చేయబడింది. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోగలరు. అని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తిరుమలయ్య, శ్రీనివాస్ రెడ్డి ,వెంకట్ రెడ్డి రాజేశ్, వెంకటయ్య, కోటమ్మ , అమల, శంకరయ్య గ్రామ ప్రజలు, ప్రముఖులు పాల్గొనడం జరంగింది.






## మత్స్య కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రతి మత్స్య కార్మికుడి కుటుంబానికి అండగా ఉంటాం**

**కొమినేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ మేకల మల్లికార్జునరావు**

**కామేపల్లి,ఆగస్టు31(జనంసాక్షి):-** కామేపల్లి మండలం పరిధిలోని కొమినేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు ధరావత్ ముత్తయ్య కుటుంబాన్ని పరామర్శించి సంఘం వారి తరపున కుటుంబ సభ్యులు ధరావత్ మంగ కి (పదివేల రూపాయలు)10000 తో పాటు ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొమినేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, పాలకవర్గ సభ్యులు.బండి నాగేశ్వరరావు, బానోతు నరసింహనాయక్, తురక బిక్షం.భూక్యా నాగేంద్రబాబు, బానోతు లక్ష్మ,గుగులోత్ కిషన్,గుగులోతు లక్ష్మ , తదితర సభ్యులు పాల్గొన్నారు.



## రైతులు పంట నమోదు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస**

**చింతకాని , ఆగస్టు 31 (జనంసాక్షి)** చింతకాని మండలంలోని రైతులకు ఆగస్టు 26వ తారీకు నుంచి పంట నమోదు కార్యక్రమం ప్రారంభించ బడినదని, మండలంలోని రైతులందరూ తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తమ యొక్క పంటను నమోదు చేయించుకోవాల్సిందిగా చింతకాని వ్యవసాయ అధికారి సోములపల్లి మానస ఒక ప్రకటనలో తెలిపారు. అంతే కాకుండా ఈ సంవత్సరం డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేయడం జరుగుతుందని.వరి, పెసర, పత్తి మొదలగు పంటలను విక్రయించేటప్పుడు ఆన్లైన్ నమోదు తప్పనిసరి చేసినందున , పంట నమోదు అనేది రైతు భరోసాకి తప్పనిసరి చేసినందున, రైతులందరూ కూడా పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలి అని , ఈ పంట నమోదు కార్యక్రమం అక్టోబర్ 25 లోపు చేయించుకోవాల్సిందిగా రైతు సోదరులును మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస కోరారు.

### లాల్ బగీచ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

## మహా అన్నదాన కార్యక్రమం

**కూసుమంచి, ఆగస్టు, 31 (జనంసాక్షి ) :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభతో గణేష్ నామ స్మరణతో మండపాల వద్ద భక్తుల కోలాహలం నెలకొంది నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నాయకన్ గూడెం (బస్టాండ్ సెంటర్ ) లో లాల్ బగీచా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి గ్రామ పెద్దలు నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, నాయకన్ గూడెం మాజీ మండల పరిషత్ సభ్యులు కొమురెల్లి ఆలింగా గోవిందరెడ్డి, నాయకన్ గూడెం మాజీ సర్పంచ్ కంచర్ల వీరారెడ్డి, మారోజు భీష్మాచారి, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గణేష్ విగ్రహ దాత కందిబండ శ్రీధర్, అన్నదాతలు బచ్చు కోటేశ్వరరావు, బచ్చు రమేష్, బచ్చు కృష్ణ మరియు గణేష్ ఉత్సవ కమిటీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ లాల్ బగీచ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం ఆనందంగా ఉందని కులమతాలకతీతంగా యువకులందరూ భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆనందోత్సవాల మధ్య నిర్వహించడం భవిష్యత్తు గ్రామాభివృద్ధికి నాందిగా ఉంటుందని వారు ఆకాంక్షించారు లాల్ బగీచా గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్త మహాశయులు,గ్రామ పెద్దలు,అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి లాల్ బగీచా గణేశ్ నవరాత్రి ఉత్సవ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు , ధన్యవాదాలు తెలిపిన వారిలో లాల్ బగీచా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, చిలక బత్తిని నాగరాజు మరియు కమిటీ సభ్యులు నిమ్మర బోయిన సంతోష్,మ,భయ్యా వినయ్, బాల్నే కోటేష్, కాసాని నరేష్,కేసరపు గోవర్ధన్, చిలక బత్తిని శ్రీహరి, పాకలపాటి బాలయోగి,కాంచాని సురేష్,రావుల ప్రకాష్, గౌని గిరి బాబు,అసిమేకల కిరణ్, చిలక బత్తిని రాహుల్, మండవ నవీన్,రావుల వినయ్, లింగంపల్లి సాయి,ఎలక ప్రశాంత్,వి.నవీన్,భరత్,కార్తీక్ సాయి, వినోద్ తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానం

**చంద్రుగొండ, ఆగస్టు 31 (జనంసాక్షి):** సెప్టెంబర్ 5వ తేదీ గురుపూజోత్సవ సందర్భంగా జరిగే వేడుకలలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పురస్కారాల కోసం జిల్లాలో పని చేస్తున్న ప్రభుత్వ మరియు లోకల్ బాడీ పాఠశాలల ఉపాధ్యాయులు సెప్టెంబర్ 3వ తేదీ లోగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.గత రెండు సంవత్సరాలలో ఉపాధ్యాయులు చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, పాఠశాలలో నమోదు అయిన విద్యార్థుల ప్రగతి, శిక్షణా విధానాల్లో తెచ్చిన మార్పులు తదితర అంశాల ఆధారంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయనున్నట్లు డీఈవో వెంకటేశ్వర చారి తెలిపారు. ఈ వివరాలను చంద్రుగొండ ఎంఈఓ ఎం. సత్యనారాయణ వెల్లడించారు.

## మృతునికి నివాళులర్పించిన సిపిఐ పార్టీ



**బూర్గంపహాడ్ ఆగస్టు 31 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సోంపల్లిలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి తోకల శ్రీను తండ్రి తోకల జేట్టయ్య (85) ఆదివారం మరణించిన విషయాన్ని తెలుసుకున్న సిపిఐ పార్టీ నాయకులు అక్కడకు చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు , అలవాల సీతారాం రెడ్డి, మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరావు, సిపిఐ సీనియర్ నాయకులు బర్ల వెంకటేశ్వర్లు, పేరం వెంకటేష్ రెడ్డి తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి తమ సంతాపం తెలియజేస్తూ... బాధిత కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు.

# ప్టెంబర్ 9న హైదరాబాదులో జరిగే మహా గర్జన సభను విజయవంతం చేయండి

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



**కల్లూరు ఆగస్టు 31(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల పెన్షన్ 6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్ 4వేలు, అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 9వ తారీఖున హైదరాబాద్లో జరిగే మహాగర్జన సభకు ఆసరా పెన్షన్ లబ్ధిదారులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు నిచ్చారు. కల్లూరు లోని శ్రీకృష్ణ మ్యాంగో మార్కెట్ ఆవరణలో శనివారం రాత్రి జరిగిన నియోజకవర్గస్థాయి వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు ఆసరా పెన్షన్ లబ్ధిదారుల సదస్సులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఆసరా పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీ ఇంకా అమలు కాలేదన్నారు. తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలు కాలం గడిచినప్పటికిని సీఎం రేవంత్ రెడ్డి పెన్షన్ల పెంపు కోసం ఇచ్చిన ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. మన అందరి హక్కులను కాపాడటం కోసం మనకు ఇచ్చిన మాట ప్రభుత్వం ద్వారా నిలబెట్టేందుకు ప్రభుత్వం మెడలు వంచైనా సరే మనం అనుకున్నది సాధించటం కోసం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్లో సెప్టెంబర్ 9న కనివిని ఎరగని రీతిలో లక్షలాదిమందితో జరగనున్న బహిరంగ సభకు ఆసరా పెన్షన్ లబ్ధిదారులు కులమతాలకు అతీతంగా వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు భారీగా తరలిరావాలని కోరారు. హైదరాబాదులో జరిగే సభ విజయవంతం కోసమే కల్లూరులో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి ఆసరా పెన్షన్ లబ్ధిదారులు వికలాంగులు, వృద్ధులు వితంతువులతో సన్నాకసభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కల్లూరు లో నిర్వహించిన సభకు వేలాదిగా తరలివచ్చిన ఆసరా చేయూత లబ్ధిదారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు భవాని చౌదరి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సునీల్ మాదిగ, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దారెల్లి వెంకటేశ్వర రావు, కల్లూరు మండల నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వెంగల వెంకటేశ్వర్లు, నల్లగట్ల వేణు, నల్లగట్ల కోటేశ్వరరావు, మోదుగు రమేష్, మాతిపోగు రాము, టౌన్ అధ్యక్షులు ఆదూరు కిరణ్ కుమార్, మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గోపాలస్వామి, కిన్నెర యాకూబ్, జొన్నలగడ్డ నవీన్, కొరకొప్పు ప్రసాద్, మల్లాది ప్రసాద్, చెరుకుమల్లి శేఖర్ పాటు ఎంఆర్పిఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతి పూజ



**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం పట్టణంలోని బ్యాంకు కాలనీ నందు 55వ డివిజన్ కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్ ఆధ్వర్యంలోని సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం 'స్మార్ట్ కిడ్జ్ పాఠశాల' ఆధ్వర్యంలో "సరస్వతి పూజ" కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించటం జరిగింది. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్మార్ట్ కిడ్జ్ కరెస్పాండంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య హాజరయ్యారు. 200 చిన్నారులకి సరస్వతి పూజ సామగ్రి, పుస్తకాలు, పెన్నులు, సరస్వతి దేవి ప్రతిమ అందించారు. చిన్నారులందరికీ సరస్వతి దేవి అనుగ్రహం ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మోతరపు సుధాకర్,భాస్కర్ రావు,వేగినాటి మధు, నవీన్,ప్రసాద్, నరేష్ తదితర ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పూజలో పాల్గొన్నారు.

# తేలు కాటుకు వ్యక్తి మృతి



**పాలేరు ఆగస్టు (31) జనంసాక్షి**
తేలు కాటుకు రైల్వే ఉద్యోగం సాధించిన వ్యక్తి మృతి చెందిన ఘటన తిరుమలాయ పాలెం మండలం రాకాసి తండా లో చోటు చేసుకోవడం జరిగింది పోతుగంటి విజయకుమార్ (26) నిరుపేద కుటుంబం లో పుట్టిన కష్టపడి చదివి రైల్వే ఉద్యోగం సాధించిన విధుల్లో చేరేముందు తనకు ఉన్న పొలం నాటుపెట్టి వెళ్దామని అనుకోని పోయిన సంవత్సరం వచ్చిన వరదలకు రాళ్ళు అన్ని పొలంలో ఉండగా వాటిని సరిచేస్తుండగా తేలు కాటుకు గురి అయింది. పరిస్థితి విషమించగా ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ కు చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామునమృతి చెందాడు ఎదిగిన కొడుకు.కండ్ల. ముందు చనిపోవటంతోవాళ్ళ ఆర్తనాదాలు మిన్నంటినాయి.

### ప్రజా సమస్యల వెలుగులోకి తీసుకొచ్చే విలేకరులకు

# ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలి



**చంద్రుగొండ, ఆగస్టు 31( జనంసాక్షి):**
ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకువెల్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న విలేకరులకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలు మంజూరు చేసి ఇల్లు కట్టించి ఇవ్వాలని కెవిపిఎస్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాయి రాజ, జిల్లా కమిటీ సభ్యుడు మిరియాల మోహన్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంధానకర్తగా వహించే పత్రిక విలేకరులపై దాడులు చేస్తుండటం హేయమైన చర్యని విమర్శించారు. ఇటువంటి వాటిని కెవిపిఎస్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.




# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా మరోమారు కాళ్లూరు సుధాకర్ రావు

**చంద్రుగొండ,ఆగస్టు 31(జనంసాక్షి):**
చంద్రుగొండ జూలూరుపాడు అన్నపురెడ్డిపల్లి మండలాల రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షునిగా కాళ్లూరి సుధాకర్ రావు మరోమారు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆదివారం చంద్రుగొండలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎన్నిక నిర్వహించారు. ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా కాళ్లూరి సుధాకర్ రావుతో పాటు కార్యదర్శులు ఎస్సార్ కృష్ణమాచారి, కోశాధికారిగా ఎస్కే మస్తాన్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా జి బూదయ్య, ఉపాధ్యక్షులుగా మీ వెంకటేశ్వర్లు మహిళా వైస్ ప్రెసిడెంట్గా బి సామ్రాజ్యం జాయింట్ సెక్రటరీగా బిఎస్ఆర్ ఆంజనేయులు శాస్త్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి నరసమ్మ పబ్లిసిటీ సెక్రటరీగా పీవీ సైదులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాళ్లూరి సుధాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారికి రావాల్సిన డిఎ, పిఆర్సీలు పెండింగ్లో ఉన్న వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం ఎన్నికైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెస్లీ, రామకృష్ణ చారి, ఎం మోహన్ రావు,ఆనంద్ కుమార్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం.. అదే పుణ్య ప్రాప్తికి మూలం..

- భక్తుని ఆకలి తీర్చే పవిత్ర సేవే అన్నదానం..
- అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో శ్రేష్టం..
- అన్నదానం వల్లే పూజ ఫలితం..









**మణుగూరు, ఆగస్టు 31 (జనంసాక్షి):**
పట్టణ ప్రజలకు విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని మణుగూరు మండల తహసిల్దార్ అద్దంకి నరేష్ అన్నారు శనివారం మండలంలోని కొలువై ఉన్న విగ్నేశ్వరులను సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు, ఎంపీడీవో శ్రీనివాసరావు తో కలిసి దర్శించుకున్నారు. అనంతరం అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఏ శుభ కార్యం మొదలుపెట్టిన వినాయకుని పూజ చేయకుండా ఏ కార్యక్రమం మొదలుపెట్టరు అలాంటి వినాయకుడికి నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం వల్ల పుణ్య ఫలం లభిస్తుంది. నవరాత్రుల్లో ఒకరోజు అన్నదానం చేయటం వెనుక ధార్మిక విశ్వాసం ఉంది. దేవుడికి పూజ చేసిన తర్వాత అన్నదానం చేస్తే అది యజ్ఞం లేదా హెూమం చేసిన ఫలితాన్ని ఇస్తుందన్నారు. ఈ అన్నదానం పూర్వం దేవాలయాల్లో పెట్టేవారు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు యాత్రికులు వస్తుంటారు వారి కోసం నిత్యం అన్నదానం ఏర్పాటు చేసేవారు. అదే పద్ధతిలో ఎక్కడైనా విగ్రహాన్ని పెట్టి పూజ చేస్తే అక్కడ అన్నదానం చేయాలి అలా చేయడం వల్ల పూజ ఫలితాన్ని భక్తులకు ఇస్తుందన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం " అన్న బ్రహ్మేతి " అంటే అన్నం భగవంతుని స్వరూపమే ఆకలితో ఉన్నవారికి అన్నం పెడితె అన్నదాత సుఖీభవ అని దీవిస్తారు అది దేవునికి సమర్పించినట్లు గా భావిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగబాబు, ఎంపీడీవో శ్రీనివాసరావు, దోసపాటి వెంకటేశ్వరరావు,నాగేశ్వర రావు ,ధర్మారావు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, నాయకులు గాండ్ల సురేష్, కృష్ణ లారీ ఓనర్స్, కూరగాయల మర్చంట్, మెకానిక్ యూనియన్, బులియన్ మార్కెట్ అసోసియేషన్, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్స్ పై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం..

**బూర్గంపహాడ్ ఆగష్టు 31 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ రిజర్వేషన్ పై మంత్రి దనసరి సీతక్క అసెంబ్లీ లో బిల్లును ప్రవేశ పెట్టినందుకు తెలంగాణ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు హార్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 285 (ఏ) సెక్షన్ ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బిసి మహిళల రిజర్వేషన్ కలిపి 50 శాంతం మించ కూడదన్న నిబంధనను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామన్నారు. ఈ కీలక నిర్ణయాన్ని తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బీసీ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ శాఖా మంత్రి ధనసరి సీతక్క కి మంత్రులు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు, మా బీసీ సమాజం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.
కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధి చాటుకున్నందుకు మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మెండే చంద్రశేఖర్, కార్యదర్శి



బెజ్జంకి కనకాచారి, పినపాక ఇంచార్జ్ నిదానపల్లి బాలకృష్ణ, మండల అధ్యక్షులు దాసరి సాంబ, ఉపాధ్యక్షులు చిప్పా రాజు, ప్రధాన కార్యదర్శి మేకల నరసింహారావు, విద్యార్థి సంఘం అధ్యక్షులు జమ్మిసాయిరాం, బీసీ నాయకుడు ఆకుల రఘు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు

### పూజల్లో పాల్గొన్న చిరుమామిళ్ల కిరణ్, దేవ భక్తుని కిషోర్ బాబు



**ఖమ్మం, (జనంసాక్షి):**
గోపాలపురం లోని ఎల్బీనగర్ నందుగల వినాయక మండపం వద్ద, చెరువు బజార్ నందు గల వినాయక మండపం, గట్టయ్య సెంటర్ ఏరియాలో గల వినాయక మండపాల వద్ద జరిగిన పూజ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవి కిరణ్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, బీఆర్ఎస్ పార్టీ ఫ్లొర్ లీడర్ కర్నాటి కృష్ణ, 14 డివిజన్ కార్పొరేటర్ కూరాకుల వల్ల రాజు, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నగర యువజన విభాగం అధ్యక్షులు దేవభక్తుని కిషోర్ బాబు, పార్టీ నగర %ాు% సెల్ అధ్యక్షుడు సురేష్ నాయక్, నగర యువజన విభాగం ఉపాధ్యక్షులు మాటేటి కిరణ్ కుమార్, వేల్పుల రాజశేఖర్, వేల్పుల కిరణ్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



### కప్పల బంధంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో

## భక్తులకు అన్నదానం





**కల్లూరు ఆగస్టు 31 (జనంసాక్షి)**
కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధం గ్రామంలో మెయిన్ సెంటర్లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రుల ఉత్సవాలు గత ఐదు రోజులుగా భక్తులు దాతల సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఆదివారం గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవ మూర్తి విగ్రహాన్ని మేళ తాళాలతో కోలాటం నృత్యాలతో జై గణేష్ మహారాజ్ కి గణపతి పప్పా మోరియా అంటూ భక్తులు ఊరేగింపుగా కోలాహలంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కర్నాటి సాంబశివరెడ్డి, కర్నాటి సదాశివరెడ్డి, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, టి సత్యనారాయణ రెడ్డి, శ్రీలం నాగిరెడ్డి, మందపాటి మాధవరెడ్డి, పుచ్చకాయల చిన్న మాధవరెడ్డి, వి రవిబాబు, కె శివశంకర్ రెడ్డి, ఎం నరేందర్ రెడ్డి, జి వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ జిల్లెల కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు నాయకులు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

### చిన్నేరు వాగులో పడి మృతి చెందిన ఎస్ కే జహంగీర్ కుటుంబానికి ఆర్థిక సహాయం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి



**భువనగిరి, రూరల్ ఆగష్టు 31(జనంసాక్షి)**
భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. కే జహంగీర్ ప్రమాదవ శాత్తు వాగులో పడి మృతి చెందగా వారి కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం మరియు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు దేవునూరి బాలయ్య ప్రమాదశతో యాక్సిడెంట్ గురై కాలు విరిగినదున అందజేసిన భువనగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి జిల్లా మరియు గ్రామ యువకులు, కార్యకర్తలు కలిసి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు డాక్టర్. ర్యాకల శ్రీనివాస్, తాజ్ పూర్ గ్రామ తాజా, మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, బిఆర్ఎస్ నాయకులు ఓరిగంటి రమేష్ గౌడ్, ఓరిగంటి వేణు గౌడ్ మరియు గ్రామ మాజీ వార్డ్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ పలువురు నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### విక్రృత శబ్దాలను విడుదల చేస్తున్న

## ఢీజేలు

### శబ్దకాలుష్యంతో గుండెలు బేజార్..




- భయంకర శబ్దాలకు ఆగుతున్న గుండెచప్పుడు..
- ఢీజెల కు అనుమతులు నిలిపివేయాలి..
- సాంప్రదాయ వాయిద్యాలను మింగేస్తున్న ఢీజె..
- కనుమరుగౌతున్న సాంప్రదాయ నృత్యాలు..

**పెనుబల్లి, ఆగస్ట్31(జనంసాక్షి):**
అత్యంత జిగుత్సా కరంగా, భయానకంగా శబ్ద కాలుష్యాలను విడుదల చేస్తూ మనుషుల గుండెలను పిం దేస్తున్నాయి ఈ మహమ్మారి ఢీజేలు, ఒకరి మాట మరొకరికి వినపడదు, చెవులు చిల్లులు పడే శబ్దాలు తప్ప ఓ మంచి చెడు ఏమి ఉండదు, గుడ్డెద్దు చేలో పడ్డట్టే ఈ డీజెవ్యవహారం, తెలుగు ప్రజలుఆది నుండి అత్యంతభక్తి శ్రద్దలతోసంప్రదాయ నృత్యాలతో కోలాహలంగా జరుపుకొనే వినాయక చవితి, విజయదశమి పండగల సాంప్రదాయ నృత్యాల స్వరూపాలను వికృత రూపాలకు మారు పేరైన "ఢీజె " అనే నల్ల దెయ్యాలు మింగేసాయి, ఒక్కప్పుడు సాంప్రదాయ మేళాలు సన్నాయి, డప్పు మేళాలతో సాంప్రదాయ నృత్యాలు, కోలాటాలతో ఉరేగింపులు, బతుకమ్మ, అమ్మవారి ఉరేగింపులు చెవులకు విందుగా, కనుల పండగలా ఉండేవి, పండుగలు అప్పుడే అయిపోయాయా అన్నట్లుగా నృత్యాలు, వాయిద్యాలు ఊరేగింపులు ఉండేవి, ఇవి క్రమేపి కనుమరుగై పోయే పరిస్థితి దాపురించి విపరీతమైన,వికృతమైన, భయానక మైన శబ్దాలను విరజిమ్మే" ఢీజె " మహమ్మారీ అనే విష సంస్కృతి మొదలైంది, ఈ ఢీజేలు భయంకరమైన శబ్దాలను విడుదల చేస్తూ మనుషుల, పిల్లల గుండెలను పిండేసి, ఆపేస్తున్నాయి, గ్రామాల్లో చాలాచోట్ల ఢీజే శబ్దమహమ్మారికి చిన్నా పెద్ద తేడా లేకుండా ఎన్నో గుండెలు ఆగస్మాత్తుగా, అర్ధాంతరంగా ఆగి పోయి వారి కుటుంబ సభ్యల్లో కుంపటి పెట్టాయి,అర్ధ రాత్రులు వికృత మైన, భయంకర మైన శబ్ద కాలుష్యాలను విదచిమ్ముతూ గ్రామాల్లో పగటి పూట కాయ కష్టం చేసి అలసి పోయి నిద్ర పోతున్న గుండెల్నిఉలిక్కి పడెలా లేపి పిండి చేస్తు న్నాయి,దేవాలయాల సమీపంలో నివాసముం టున్న వారి పరిస్థితి మరీ నరక ప్రాయంగా మారింది, దేవాలయాల సమీపంలో నివాసముం టున్న ప్రజలు అదృష్టంగా భావించే వారు, ఇప్పు డు ఈ శబ్ద కాలుష్యా లకు బెంబే లెత్తి పోతున్నారు, ఢీ జె ల వికృతం రూపం,మంచి, చెడు, ఏ కార్యక్రమమైన అక్కడ చేరిమనిషి కి మనిషికి మధ్య మాటలు లేకుండా కేవలం సైగల తోనే మాట్లాడు కొనే దుస్థితి కి తెచ్చాయి ఈ డీ జె వికృత శబ్దాలు, మరి ఇంత భయంకరంగా శబ్ద కాలుష్యా లను విడుదల చేస్తూ మనుషుల ప్రశాంతతాను హరించి వేస్తూ, మనుషుల గుండెలను పిండి వేస్తున్న ఈ ఢీ జె మహమ్మా రులను ఎందుకు నిరోదించరు, ఎందుకు పర్మిషన్ లు ఇస్తున్నారు? కొంతమంది మెప్పుకోసం రాజకీయ నాయకులు, రాజకీయాలకు తలొగ్గి అధికారులు..వెరసి ఢీజెలకు అనుమతులు.. గుండెలను ఆపేస్తున్న ఢీజె శబ్ద దెయ్యాలు..



## పర్యావరణ పరిరక్షణకు బంక మట్టి విగ్రహం ఏర్పాటు అభినందనీయం

**వేదాంత భజన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ నరసింహ**

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): గణేష్ నవరాత్రుల సందర్భంగా జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని విగ్రహం వద్ద జిల్లా ఎస్పీ కె.నరసింహ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీవేదాంత భజన మందిరం ఆలయంను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లోని ఖైరతాబాద్ విగ్రహం కంటే ఒక సంవత్సరం ముందుగానే సుమారుగా 74 సంవత్సరాల పాటు శ్రీరామనవమి, గణపతి నవరాత్రులు ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.. పర్యావరణాన్ని పరిరక్షించుటకు బంక మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించడం పట్ల కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ వెంకటయ్య, మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కోశాధికారి సోమ అశోక్, కమిటీ సభ్యులు సోమ సుమన్, మాజీ కౌన్సిలర్ గండూరి రమేష్ ,కక్కిరేణి విజయ్, ఓరుగంటి శేఖర్, భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ అనంతుల కృపాకర్, రంగరాజు రుక్మారావు మాజీ కౌన్సిలర్ చలమల్ల నరసింహ, చకిలం రాజేశ్వరరావు, మొరిశెట్టి శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ బైరి విజయకృష్ణ, చల్లా సత్యనారాయణ,భజన మండలి సభ్యులు చిత్తలూరు శ్రీధర్, కొత్తూరు స్వాతి, హిమబిందు, గోదాదేవి, విజయలక్ష్మి, మందిర అర్చకులు ధరూర్ సింగరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.




## అంకితభావంతో అందించే సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు

**ఘనంగా ఎస్టీఓ నిమ్మల వెంకన్న గౌడ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవం**

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): సూర్యాపేట ఉప కోశాధికారి నిమ్మల వెంకన్న గౌడ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని కాసరబాద్ రోడ్డులోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు నిమ్మల వెంకన్న గౌడ్ సురేఖ దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో ప్రజలకు అందించే సేవలతోనే ఉద్యోగికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు.నిమ్మల వెంకన్న గౌడ్ విధి నిర్వహణలో అంకితభావం, నిబద్ధతతో పని చేసి అందరి మన్ననలు పొందారని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, ఉద్యోగ విరమణ అనంతర జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట డీటీఓ రవికుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య, బూర శ్రీధర్ భవాని, వెంకన్న సంధ్య, జొన్నగాని రాజేష్ సరిత, మహేశ్వర్, దివ్యశ్రీ, శ్రీచరణ్ సాయి, హన్సి శ్రీ, కౌశిక్, నైత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ పటేల్ శ్రీధర్ రెడ్డి పౌర సన్మాన కార్యక్రమం

**అమెరికాలోని మేరీ ల్యాండ్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్న పటేల్ శ్రీధర్ రెడ్డి**



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): స్ప్రెడ్ ఇండియా సేవా సంస్థ ద్వారా సూర్యాపేట నియోజకవర్గంలో ఎన్నారై పటేల్ శ్రీధర్ రెడ్డి గత 25 సంవత్సరాల నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సహజ కవి, రచయిత అందె శ్రీ అన్నారు. అమెరికాలోని మేరీ ల్యాండ్ యూనివర్సిటీ నుండి పటేల్ శ్రీధర్ రెడ్డి గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్న సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలాజీ కన్వెన్షన్ సెంటర్ లో లయన్ డాక్టర్ పటేల్ శ్రీధర్ రెడ్డిని పలు స్వచ్ఛంద సంస్థలు, పౌర సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి కవి అందె శ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాకు చెందిన మేరీ ల్యాండ్ యూనివర్సిటీ పటేల్ శ్రీధర్ రెడ్డి సేవలను గుర్తించి డాక్టరేట్ ఇవ్వడం హర్షణీయమని అన్నారు పటేల్ శ్రీధర్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులలో సృజనాత్మకత, నైపుణ్యం పెంచడానికి తన వంతు కృషి చేస్తున్నారని తెలిపారు.అనంతరం తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు అమెరికాలో స్ప్రెడ్ ఇండియా సంస్థ నెలకొల్పి తన పుట్టిన ప్రాంతంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఉద్దేశంతోనే బాలెంల ప్రభుత్వ పాఠశాల, ఇమాంపేట కేజీబీవీ,ఇమాంపేట మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల చివ్వెంల, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ సూర్యాపేటలో డిజిటల్ క్లాసు రూమ్ ల నిర్మాణం,టాయిలెట్లు, గ్రౌండ్ నిర్మాణానికి, డ్యుయల్ బెంచ్ ల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేశారని అన్నారు.ఉత్తమ ప్రతిభ కనపరిచే విద్యార్థులకు ప్రతి ఏటా స్కాలర్షిప్ లు ఇస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉండ్రుగొండ దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్,తీకుళ్ల సాయిరెడ్డి, న్యాయవాదులు షఫీ ఉల్లా నాతి సవీందర్, నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, న్యాయవాది శశిధర్, తలమల హుసేన్, మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న, తోట శ్యామ్ ప్రసాద్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, ఇరిగి కోటిశ్వరి, యమా ప్రభాకర్ పలువురు వైద్యులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నాలు తొలగి అందరికి శుభాలు కలగాలి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): విఘ్నాలు తొలగి గణనాథుని ఆశీస్సులతో అందరికి శుభాలు కలగాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.జిల్లా కేంద్రంలోని అలంకార్ థియేటర్ రోడ్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద గణేశుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణపతి హోమం, ప్రత్యే క పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 37వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ అనంతుల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆది దేవునిగా భావించే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు కుల మతాలకు అతీతంగా జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లీశ్వరి,మొరిశెట్టి శ్రీనివాస్ నవరాత్రి ఉత్సవ సభ్యులు తోట శ్యాంప్రసాద్, కాసం జగన్, బూర్ల మధు సూధన్, మురారిశెట్టి శ్రీధర్, మహంకాళి రమేష్, పోతుగంటి మల్లికార్జున్, వీరవెల్లి విజయ్, మనసాని రామ్మూర్తి, గుడిపాటి సురేష్, గుడిపాటి రమేష్, జూలకంటి ఉదయ్,తెల్ల వెంకటేశ్వర్లు, వందనపు రజనీకాంత్, వీర్లపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని సీతారామపురం వై జంక్షన్ వద్ద నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద ఆదివారం మారేపల్లి సోమ నారాయణ సుజాత అండ్ సన్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావుల శంకర్, రావుల వెంకటేశ్వర్లు, సంగు జానీ, తోట బిక్షం, సంగు శ్రీను, పగిళ్ల విజయ్, అర్చకులు శ్రీనివాస్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న....



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని శ్రీసాయి నగర్ లో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం అన్నదాన కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు.ఈ వేడుకల్లో కొంతం జగదీశ్వర్ రెడ్డి,కొంతంరాజేష్ రెడ్డి, కర్నాటి రవి, పోలెబోయిన ఎల్లయ్య, ఆవుల శ్రీనివాస్, పోలెబోయిన వేణు, చెరుకు వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి మధుకర్,సతీష్, దోనాల శ్రీనివాస్,సతీష్, వెంపటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ క్షమాపణలు చెప్పాలి

**బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్**



నల్గొండ బ్యూరో (జనంసాక్షి) దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాతృ మూర్తి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ భేషరతుగా క్షమాపణలు చెప్పాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ మాతృ మూర్తి పై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు నల్గొండ జిల్లా కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రామరాజు యాదవ్ మాట్లాడుతూ బీహార్ లో ఓట్ చోరీ యాత్ర పేరుతో ప్రజలను మోసం చేస్తూ దొంగ పాదయాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ యాత్ర విఫలం కావటంతో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మీద అక్కసు తో ఆయన మాతృ మూర్తిని అవమానం పర్చేలా మాట్లాడటాన్ని భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా, నియోజకవర్గం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు సంబంధంలేని స్వర్గస్తురాలయిన మోడీ మాతృ మూర్తిని కించపరిచే విధంగా మాట్లాడం ఈ దేశం లో మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీ కి ఉన్న చిత్తశుద్ధి ఏంటో రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో తేటతెల్లమైందన్నారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ, బీజేపీ జిల్లా నాయకులు లకడపురం వెంకటేశ్వర్లు, బుచ్చుల నాగరాజు, చామకూరి మహేష్, బొడిగె భరత్, బాసాని కార్తీక్, కటకం మహేష్, లోహిత్ రెడ్డి, రాఘవ, బిల్లా నాయక్, వెంకట్ రెడ్డి, రవి, జానయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.